**VISAKHAPATNAM APARTMENT RESIDENTS' WELFARE ASSOCIATION (VARWA)**

**Greater Visakha Resident Colony Associations' Federation (NIVAS)**

**Visakhapatnam** **Date: 06.11.2024**

## పత్రికా ప్రకటన

విషయం: విద్యుత్ ట్రూ అప్ ఛార్జీలు మరియు ఫ్యూయల్ సర్దుబాటు ఛార్జీలు రద్దు చెయ్యాలని వినతి.

రాష్ట్ర ప్రజలపై 14000 కోట్ల రూపాయలకు పైగా ట్రూ అప్ ఛార్జీలు, ఫ్యూయల్ సర్దుబాటు ఛార్జీలు బాదడానికి రంగం సిద్ధం అయింది. 2022-23 సంవత్సరానికి 6072 కోట్ల రూపాయల ట్రూ అప్ ఛార్జీలు వసూలు చెయ్యమని APERC ఉత్తర్వులు జారీ చేసింది. 2023-24 సంవత్సరానికి ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జస్ట్మెంట్ (FPPCA) కోసం 8126 కోట్ల రూపాయలు వసూలు చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ విద్యుత్ పంపిణీ సంస్థలు డిస్కమ్ లు APERC కి మరల ప్రతిపాదనలు పంపించారు. ఇంతకు ముందు నుండే ఒక FPPCA నెలనెలా విద్యుత్ బిల్లులో వసూలు జరుగుతూనే ఉంది. ఇప్పుడు మరో రెండు ఛార్జీలు బిల్లులో కలుస్తాయి. ఇలా విద్యుత్ ఛార్జీలు ప్రజల నడ్డి విరుస్తున్నాయి. వీటికి అంతం ఉందా అసలు ? ట్రూ అప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు తో ప్రతినెలా విద్యుత్ బిల్లు హనుమంతుడి తోక లాగా పెరిగి పోతూనే ఉంది. జరిగి పోయిన సంవత్సరాలకి ఛార్జీలు చెల్లించేశాము. కానీ పంపిణీ సంస్థలు చేసే అవకతవకలకు, ప్రైవేటు జనరేషన్ కంపెనీలకు లాభాలు పెంచడానికి అధిక రేట్లలో కొన్న విద్యుత్ కి, ప్రభుత్వం నుండి రావాల్సిన సబ్సిడీలు రాబట్టకపోవడం వలన వచ్చే లోటుపాట్లకి, లీకేజీ ల వలన వచ్చే నష్టాలకు వినియోగదారులను ఇలా వేధించడం అన్యాయం.

తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను పెంచబోమని ఎన్నికల వేళ NDA నాయకత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ట్రూ అప్ ఛార్జీలు మరియు సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయించడానికి తగు చర్యలు తీసుకోవాలని గౌ. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు ఈ విషయంలో తగిన విధంగా జోక్యం చేసుకుని సమస్యను ప్రజా దృష్టి తో పరిష్కారం చేయాలని గౌ. ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి విజ్ఞప్తి చేస్తూ వార్వా నివాస్ గా వినతి పత్రాలను పంపించాము.

ఇట్లు

**BB Ganesh, General Secretary, VARWA -9440133400**
**Pitta Narayana Murty, General Secretary, NIVAS.**

**Appeal for abolition of True up charges and fuel cost adjustment charges**

The scenario has been set to levy electricity true up charges and fuel power purchase cost adjustment charges to the tune of Rs 14000 crores on the people of AP. APERC has already given clearance for recovery of true up charges of Rs 6072 crores pertaining to the year 2022-23. Now the Discom companies have sent to the APERC another proposal for recovery of Fuel and Power Purchase Cost Adjustment (FPPCA) charges pertaining to the year 2023-24. Already some amount is regularly being charged as FPPCA charges through our monthly bills. Now two more charges will be included in our monthly bills. This will be highly burdensome on the people. Is there any ending to such unjust recoveries? Our monthly consumption charges are very little compared to the additional charges of true up charges and fuel adjustment charges. The people are subjected to lots of harassment due to the additional charges made because of management deficiencies, more rates paid to the private power generation companies than anticipated, for power leakages and for non-reimbursement for the subsidies by the government.

Our NDA government gave an assurance to the people at the time of elections that they would not hike the power charges if they were elected.

Hence VARWA NIVAS have sent appeals to the Honourable Chief Minister and the Honourable Dy Chief Minister to intervene into the issue and abolish the true up charges and fuel adjustment charges and relieve the people of the heavy burdens.

**BB Ganesh, General Secretary, VARWA -9440133400**
**Pitta Narayana Murty, General Secretary, NIVAS.**